యాదగిరిగుట్ట ప్రధానాలయంలో భక్తుల క్యూ

యాదగిరిగుట్ట క్షేత్రం.. భక్తజన సంద్రం

- లక్ష్మీనరసింహుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు
- సుమారు 38 వేల మంది స్వామివారి దర్శనం

యాదగిరిగుట్ట, అక్టోబర్ 1: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. ఆదివారం సెలవు కావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఎటుచూసినా భక్తులే కనిపించారు. మాఢవీధులు, క్యూలైన్లు, ప్రసాద విక్రయశాల, లక్ష్మీ పుష్కరిణి, కల్యాణకట్ట, సత్యనారాయణ వ్రత మండపం భక్తులతో కిటికిటలాడాయి. స్వామివారి ధర్మదర్శనానికి 4 గంటలు, ప్రత్యేక దర్శనానికి 3 గంటల సమయం పట్టిందని భక్తులు వెల్లడించారు. స్వామివారి సన్నిధిలో స్వామి, అమ్మవార్లకు నిత్యారాధనలు శాస్త్రోక్తంగా జరిగాయి. తెల్లవారుజామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో నారసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా సువర్ణ పుష్పార్చనలు జరిపించారు. ప్రధానాలయం వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవసేవ జరిపారు. అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరుకల్యాణతంతు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు చేపట్టారు. రాత్రి స్వామివారికి తిరువరాధన చేపట్టి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయ స్వామికి సహస్రనామార్చన జరిపారు. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా జరిపించారు. సుమారు 38 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలు కలిపి ఆలయ ఖజానాకు రూ.45,47,824ఆదాయం సమకూరిందని ఆలయ ఈఓ గీత, అనువంశికధర్మకర్త నరసింహమూర్తి తెలిపారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

వలిగొండ, అక్టోబర్1: శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2000-2001 బ్యాచ్ విద్యార్థులు మండల కేంద్రంలో అపూర్వ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, భాస్కర్, జిలాని, ఎల్లయ్య, నాగిరెడ్డి, జ్యోతి, ప్రభాకర్, అశోక్‌రెడ్డి, ప్రసాద్, లక్ష్మణ్, అనంతరెడ్డి, పూర్వ విద్యార్థులు పల్సం బాలరాజు, బిత్తిని పాండు పాల్గొన్నారు.

స్లాబ్ పనులు ప్రారంభం

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 1 : మండలంలోని పెంచికల్‌పహాడ్‌లో ఎమ్మెల్యే సహకారంతో యువజన సంఘాల భవన నిర్మాణం కోసం మంజూరైన రూ.10లక్షలతో చేపట్టిన భవనం స్లాబ్ పనులను ఆదివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జనగాం పాండు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామల అభివృద్ధికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేకు ప్రజలంతా రుణపడి ఉండాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్, సిలివేరు మధు, జిన్నా నరసింహ, గోపె నరసింహ, పల్లెపాటి రవికుమార్, సిలివేరు నర్సింహ, సిలివేరు భూములు, చింతల కిష్టయ్య, గోపె రాజు, సిలివేరు యాదయ్య, సిలివేరు లలిత పాల్గొన్నారు.

నేడు మహాత్మాగాంధీ జయంతి

భువనగిరి కలెక్టరేట్, అక్టోబర్ 1 : జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

- భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి
- బీబీనగర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

బీబీనగర్, అక్టోబర్ 1 : ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మక్తానంతారం, వెంకిర్యాల, పడమటిసోమారం, పల్లెగూడెం, రుద్రవెల్లి, రాఘవాపూర్, రహీంఖాన్‌గూడెం, బ్రాహ్మణపల్లి, చిన్నరావులపల్లి, ఎర్రబెట్టతండా, రాముని గుండ్లతండా, గొల్లగూడెం, రావిపహాడ్, రావిపహాడ్ తండా గ్రామాల్లో సీసీ రోడ్లు, కమ్యూనిటీ భవనాలతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, గడపగడపకూ బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్థాయీ సంఘం చైర్మన్, జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల కో ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు మంచాల రవికుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ గ్రామశాఖల అధ్యక్షులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

రహీంఖాన్‌గూడెంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

డ్రైవింగ్ లైసెన్స్‌ల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులను భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లైసెన్స్ తీసుకున్న వారందరికీ త్వరలోనే ఉచితంగా హెల్మెట్లు అందజేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిలువేరు బాలనరసింహ, బందారపు లక్ష్మణ్‌గౌడ్, పట్టణాధ్యక్షుడు సీత వెంకటేశం, కార్యదర్శులు గునిగంటి మల్లేశం, సీత శ్రవణ్, నాయకులు పాల్గొన్నారు.

వినాయకుడికి ఎమ్మెల్యే పూజలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని లక్ష్మణ్‌నగర్‌లో విజేత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సీత వెంకటేశం, సీత శ్రవణ్, ఏవీ కిరణ్, పద్మశాలీ యువజన సంఘం అధ్యక్షుడు గంజి యుగంధర్, యూత్ క్లబ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఉగ్యోగుల వినతి

భువనగిరి కలెక్టరేట్ : తెలంగాణ నెట్వర్క్ ఉద్యోగుల సంఘం సభ్యులు ఆదివారం భువనగిరిలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ సమస్యలను వివరించగా.. ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వారిలో సంఘం జనరల్ సెక్రటరీ కాయితి రమణారెడ్డి, పబ్లిసిటీ సెక్రటరీ రాపోలు నాగరాజు, జాయింట్ సెక్రటరీ నందిపాటి ప్రేమానందం, సభ్యులు ప్రదీప్, నవీన్, శంకర్, సైదులు, రాజు ఉన్నారు.

ప్రజలంతా పరిశుభ్రత పాటించాలి

- సీడీఎంఏ దాసరి జాన్సన్
- జిల్లా వ్యాప్తంగా స్వచ్ఛతా హీ సేవ

భువనగిరి సిటీ : స్వచ్ఛతా హీ సేవలో పాల్గొన్న సీడీఎంఏ జాన్సన్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు

భువనగిరి సిటీ : పట్టణ కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం భువనగిరి కోటలో స్వచ్ఛతా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీఎంఏ దాసరి జాన్సన్ మాట్లాడుతూ స్వచ్ఛతా కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత నర్ర రవికుమార్, మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ టూరిజం ఉపేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, మౌంటెయినర్ కుమారి అన్వితారెడ్డి, సద్ది వెంకట్‌రెడ్డి, జంపాల అంజయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బీబీనగర్‌లో..

బీబీనగర్ : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మీశ్రీనివాస్ సూచించారు. ఆదివారం పట్టణంలోని బస్‌స్టాప్ నుంచి తాసీల్దార్ కార్యాలయం వరకు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏడాది పొడవునా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే బీబీనగర్ ఎయిమ్స్ చీఫ్ నోడల్ ఆఫీసర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అభిషేక్ అరోరా ఆధ్వర్యంలో బీబీనగర్-పోచంపల్లి రహదారిలో క్లీన్ లీనెస్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, ఎయిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ లక్కిరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్టలో చెత్తను తొలగిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుధాహేమేందర్‌గౌడ్ తదితరులు

యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్ట : పట్టణంలోని పలుచోట్ల స్వచ్ఛతా కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సుధాహేమేందర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రమదానం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, ఎస్ఐ కిరణ్‌బాబు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రామన్నపేటలో..

రామన్నపేట : స్వచ్ఛతే మా ధ్యేయం-శ్రమదానం మా యజ్ఞం.. అంటూ వివిధ గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో శ్రమదానం నిర్వహించారు. పిచ్చి మొక్కలను, చైత్తా చెదారాన్ని తొలగించి వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎం)లో..

ఆత్మకూరు(ఎం) : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బండారి యాదగిరి, సర్పంచ్ నగేశ్, ఎంపీఓ పద్మావతి, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, బిల్ కలెక్టర్ సుదర్శన్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాజాపేటలో..

రాజాపేట : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్‌రెడ్డి, ఉప సర్పంచ్ గంధమల్ల నర్సింహులు, మదర్ డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పారుపల్లి సత్తిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమేశ్ పాల్గొన్నారు.

వలిగొండలో..

వలిగొండ : సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎల్‌పీఓ సాధనం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ కార్మికులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్, అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలిత, ఎంపీడీఓ గీతారెడ్డి, ఎంపీఓ కేదారీశ్వర్, డాక్టర్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ యాదగిరి, పల్లె దవఖాన వైద్యాధికారులు రంజిత్, కపిల, సుమ, సందీప్, సూపర్‌వైజర్ అరుంధతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బీబీనగర్‌లో పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న ఎయిమ్స్ వైద్యులు